ప్రజాశక్తి
సోమవారం 1 జనవరి 2024 8 పేజీలు





గుంటూరు పల్నాడు

సందడే...సందడి


గుంటూరులో బేకరీ వద్ద కేకులు కోసం వేచిఉన్న వినియోగదారులు

- ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు
- దుకాణాలు,వ్యాపార సంస్థలు కిటకిట
- విద్యా సంస్థలు, హోటళ్లు, కార్యాలయాల్లో సందడి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం రాత్రి నుంచి ఉత్సాహంగా ప్రారంభం అయ్యాయి. యువత ఆనందోత్సవాలతో వేడుకల్లో పాల్గొన్నారు. విద్యా సంస్థలు, హోటళ్లు, రెస్టారెంట్లులలో వేడుకలు ఘనంగా జరిగాయి. సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు రహదారులన్నీ కిటకిటలాడాయి. నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాటు చేశారు. కేకులు, స్వీట్స్, పండ్లు, బహుమతులు, బొకేలు, విక్రయాలు భారీగా జరిగాయి. గుంటూరుతో పాటు అన్ని పట్టణాల్లో కూడా ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి వ్యాపారులు కొనుగోలు దారులను ఆకర్షించారు. బేకరీలు, వస్త్ర దుకాణాలు కిటకిటలాడాయి. ఆదివారం అర్ధరాత్రి దాటే వరకు వేడుకలు కొనసాగాయి. గుంటూరుతో పాటు నర్సరావుపేట, చిలకలూరిపేట, సత్తెనపల్లి, తెనాలి, పొన్నూరు, మంగళగిరి, తాడేపల్లి తదితర పట్టణాల్లో కూడా ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి వ్యాపారులు కొనుగోలు దారులను ఆకర్షించారు. నూతన సంవత్సరం సందర్భంగా బేకరీలు, బొకేలు, పూలు, పండ్ల, వస్త్ర దుకాణాలు కిటకిటలాడాయి. పట్టణాలతో పాటు మండల కేంద్రాల్లో కూడా పెద్ద సంఖ్యలో ఈ దుకాణాలు వెలిశాయి. విఐపిలకు పూలదండలు, పండ్లు ,మిఠాయిలు ఇచ్చేందుకు ఉద్యోగులు, వివిధ సంస్థల నిర్వహాకులు క్యూ కట్టారు. రహదారుల పక్కన మిఠాయిలు, కేకులు, కూల్‌డ్రింక్స్, పండ్లు, ఫలాలు, బొకేలు, పూలదండలు విక్రయించే స్టాల్స్‌కి సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి వరకు రద్దీ కొనసాగింది. విద్యా సంస్థలు, వాణిజ్యసంస్థలు,ప్రభుత్వ,ప్రయివేటు కార్యాలయాల్లో ముందస్తుగానే నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాత్రి 9 గంటల నుంచి పోలీసులు

2లో

పోటీ కార్మికులతో పనిచేయిస్తే ఊరుకోం

నరసరావుపేటలో కమిషనర్‌ను అడ్డుకున్న మున్సిపల్ కార్మికులు

వాటర్ ట్యాంకుపైకి ఎక్కి నిరసన - కమిషనర్ హామీతో విరమణ


కమిషనర్ కారును అడ్డుకున్న మున్సిపల్ కార్మికులు, సిఐటియు నాయకులు

3లో





వార్తలు లోపలి పేజీల్లో

గుంటూరు అంగన్వాడీ సమ్మె శిబిరంలో కబడ్డీ ఆడుతున్న అంగన్వాడీలు, నరసరావుపేట సమ్మె శిబిరంలో కోలాటం ఆడుతున్న అంగన్వాడీలు

సమ్మె కేంద్రాల్లో అంగన్వాడీల ఆటా-పాటా

గుంటూరు,పల్నాడు జిల్లాల్లో కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె - పలు రాజకీయ, ప్రజాసంఘాల నాయకులు మద్దతు

ఇంటర్వ్యూ

మహిళలు, బాలికల రక్షణకు చర్యలు

- తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి
- ప్రతి ఒక్కరూ ఎస్ఓఎస్ యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలి
- పల్నాడు జిల్లా దిశా పోలీసు అధికారి యు.రవిచంద్ర

8లో

మా మొర ఆలకించండి...

సమగ్ర శిక్ష ఉద్యోగులు వినూత్న నిరసన

మున్సిపల్ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన



గుంటూరులో అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి-గుంటూరు :గత ఎన్నికల్లో మున్సిపల్ కార్మికులకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ గుంటూరులో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించి నిరసన తెలిపారు. గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఎదుట సమ్మె శిబిరం నుండి హిందూ కాలేజి కూడలి వరకూ కార్మికులు ప్రదర్శన చేపట్టారు. 6వ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా సమ్మె శిబిరంలో సిఐటియు గుంటూరు నగర పశ్చిమ కమిటి అధ్యక్షులు బి.సత్యనారాయణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వైపు పట్టణాల్లో ప్రజలపై పెద్ద ఎత్తున్న పన్నుల భారం మోపుతూ, పట్టణాలను శుభ్రంగా ఉంచుతున్న కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోవట్లేదని విమర్శించారు. చాలీ చాలని వేతనాలతో వెట్టిచాకిరీ చేస్తున్నారని, నిత్యం దుమ్ము, ధూళిలో పనిచేస్తూ, అనారోగ్యం పాలవుతున్నా సరైన వైద్య సదుపాయం పొందే స్థోమత లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. కార్మికుల శ్రమను కీర్తించటం మాని, వారి సంక్షేమానికి చర్యలు తీసుకోవాలన్నారు. ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) జిల్లా ప్రధాన కార్యదర్శి బి. ముత్యాలరావు మాట్లాడుతూ సిఎం హామీలు అమలు చేయమని కోరుతున్న కార్మికులపై ప్రభుత్వం పోలీసుల్ని ప్రయోగించి, నిర్భంధం ప్రయోగిస్తుందన్నారు. ప్రభుత్వ వెంటనే ఇచ్చిన హామీలు అమలుకు పూనుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే నిరవధిక సమ్మెను ఉధతం చేస్తామని హెచ్చరించారు. సమ్మె శిబిరంలో యూనియన్ నాయకులు పూనేపల్లి శ్రీనివాసరావు, పాశం పూర్ణచంద్రరావు, కాటమరాజు, కుంభా శివయ్య, ఏటుకూరు రోశమ్మ, కారసాల శౌరమ్మ, సామ్రాజ్యం, సువార్త, ఎల్లయ్య, కాళంగి భాగ్యరాజు, గర్నెపూడి ప్రసాదరావు, ఊటుకూరు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మంగళగిరి :మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మె ఆదివారం నాటికి ఆరవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చంగయ్యా మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకష్ణ, యూనియన్ నాయకులు కే ఏసు, ఎస్ నాగేశ్వరరావు, ఎస్ అంజి బాబు, పి శంకర్రావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి :ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకుని తమ డిమాండ్లు పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్, జిల్లా మున్సిపల్ ఎంప్లాయీస్ వర్కర్స్ యూని యన్ ఆధ్వర్యంలో ఆదివారం తాడేపల్లిలో మున్సిపల్ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. సమ్మె జరుగుతున్న మున్సిపల్ జోనల్ కార్యాలయం నుండి బోసుబొమ్మ సెంటర్ వరకు ప్రదర్శన సాగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు పర్మినెంట్ సిపిఎస్ రద్దు చేయాలని, ఒపిఎస్ అమలు చేయాలని, విలీన పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులకు ఆప్కాస్ జీతాలు, హెల్త్ అలవెన్స్ అమలు చేయాలని, క్లాప్ ఆటో డ్రైవర్లకు రూ.18,500 కనీస వేతనం ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్ రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వేముల దుర్గారావు, బూరుగ వెంకటేశ్వర్లు, కొట్టె కరుణాకరరావు, ఎ.శౌరిబర్తులం, డి.విజయబాబు, వెంగమ్మ, కామాక్షి, వై.రాంబాబు, సతీష్, ఆర్.వేణు, సిహెచ్.మరియదాసు, డేవిడ్, సుశీలరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలి: మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తాత్సారం చేస్తుందని, వారి సమ్మెకు సిపిఎం అండగా నిలుస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పాశం రామారావు చెప్పారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన మున్సిపల్ కార్మికుల సమ్మె శిబిరాన్ని ఆయన ఆదివారం సందర్శించారు. కార్మికుల సమస్యలు, వారి డిమాండ్లను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం చెల్లించాలని కార్మికులు కోరటం కార్మికుల న్యాయమైన డిమాండ్ అన్నారు. ప్రజారోగ్యం కోసం కోవిడ్ సమయంలో సైతం ప్రాణాలకు తెగించి పోరాడిన కార్మికులకు సమాన పనికి సమాన వేతనం


తెనాలిలో మద్దతు తెలుపుతున్న పాశం రామారావు


ఎర్రబాలెంలో



మంగళగిరిలో



తాడేపల్లిలో

చెల్లించడం కనీస ధర్మం అన్నారు. అదే సమయంలో సుప్రీం కోర్టు ఆదేశాలను అమలు చేయాలన్నారు. పదవీ విరమణ చేసిన కార్మికులకు కనీస పెన్షన్ చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని, చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. కార్మికుల ఆందోళనకు అండగా నిలుస్తామని, అన్ని రాజకీయ పార్టీల మద్దతు కూడగడతామన్నారు. కార్యక్రమంలో తెనాలి కమిటీ కార్యదర్శి కె. బాబు ప్రసాద్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు హుస్సేన్ వలి, సిపిఎం సీనియర్ నాయకులు ఎం. శివసాంబిరెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికుల సంఘం కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు ఎం. పద్మ సీపీఎం కు ధ్యన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం లో రాచూరి వేంకటేశ్వర్లు, దుర్గా ప్రసాద్, నాగార్జున, మరియమ్మ, జయలక్ష్మి, నారాయణ, ఎం. సుజాత, సౌరమ్మ, అనూరాధ, కనకలక్ష్మి, సంతోషం, దార్ల పద్మ, జి నాగలక్ష్మి, లక్ష్మణ్ రావు పాల్గొన్నారు

ప్రజాశక్తి మంగళగిరి రూరల్ :మండలంలోని ఎర్రబాలెం గ్రామంలో పారిశుధ్య కార్మికులు చేపట్టిన దీక్షలకు బీసీ సంఘాల నేతలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఎం రవి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికుల సమ్మె ఆరో రోజుకు చేరుకున్న ప్రభుత్వం పరిష్కరించేందుకు ముందుకు రాకపోవడంతో వార్డుల్లో చెత్త పేరుకు పోయి, కుళ్ళి కంపు కొడుతూ దుర్గంధం వెదజల్లుతున్నదని అన్నారు. ఎంటిఎంసి కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న విలీన గ్రామాల మున్సిపల్ కార్మికులకు జీవోలు అమలు జరపకుండా, కేవలం రూ.12 వేలతో సరిపెడుతున్నారని, కనీసం మున్సిపల్ కార్మికులకు యూనిఫాం, చెప్పులు, సబ్బులు, కొబ్బరి నూనె, మాస్కులు, గ్లౌజులు ఏమి ఇవ్వడం లేదన్నారు. బీసీ సంక్షేమ సంఘం మంగళగిరి నియోజకవర్గ యువజన అధ్యక్షులు ఆలా శివాజీ మాట్లాడుతూ ఎంటీఎంసీ కార్పొరేషన్ లో విలీనమైన గ్రామాల లో అధిక పన్నులు వసూలు చేస్తూ, కార్మికులకు జీతాలు సక్రమంగా ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. విలీన గ్రామాల మున్సిపల్ కార్మికులందరి నీ ఆప్కాసులోకి తీసుకొని వీరికి కూడా మున్సిపల్ కార్మికులకు ఇస్తున్న విధంగానే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమ్మెకు టిడిపి సీనియర్ నాయకులు అలా వెంకటనారాయణ, బీసీ సంక్షేమ సంఘం మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి నల్లబోతుల సుబ్బారావు మంగళగిరి మండల అధ్యక్షులు చొప్పవరపు గోపి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు అలా సాంబయ్య, అలా శ్రీను, అంకం వినయ్ తదితరులు మద్దతు తెలిపారు.

ప్రముఖుల నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలందరికీ జిల్లాలోని పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి విడదల రజనీ, ప్రభుత్వ విప్ లేళ్ల అప్పిరెడ్డి , జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి, జిల్లా ఎస్‌పి ఆరీఫ్ హఫీజ్ శుభాకాంక్షలు తెలిపారు. 2024లో కూడా ఇంటింటా ఆనందాలు, ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

జిఎంసికి ఒక్క రోజే రూ.1.26 కోట్లు పన్ను వసూలు

ప్రజాశక్తి -గుంటూరు

ప్రస్తుత అర్థ సంవత్సరానికి వడ్డీ లేకుండా పన్ను చెల్లింపులకు సంబంధించి చివరి రోజైన ఆదివారం 1 కోటి 26 లక్షల రూపాయలు వసూళ్ల అయినట్టు గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి ఒక ప్రకటనలో తెలిపారు.దీంతో చివరి రోజు పన్ను వసూళ్లలో జిఎంసి రాష్ట్రంలోనే తొలి స్థానంలో నిలిచిందన్నారు. నగర అభివద్ధిలో కీలకమైన పన్ను చెల్లింపులో ముందు పీఠిన ఉన్న గుంటూరు నగర ప్రజలకు కమిషనర్ చేకూరి ధన్యవాదాలు తెలిపారు.. పన్నువసూళ్లకు కషిచేసిన డిప్యూటీ కమిషనర్లు, రెవెన్యూ అధికారులు, ఇన్స్పెక్టర్లు, అడ్మిన్ కార్యదర్శులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ప్రజాశక్తి కేలండర్,ఆవిష్కరించిన మంత్రి రజనీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



ప్రజాశక్తి 2024 నూతన సంవత్సర కేలండర్‌ను మంత్రి విడదలరజనీ ఆదివారంరాత్రి తన కార్యాలయంలో ఆవిష్కరించారు.ప్రజాశక్తి డైరీ, ఆఫీసు కేలండర్‌ను కూడా ఆమె ఆవిష్కరించారు.



ప్రజలకు జగన్‌పై నమ్మకం తగ్గదు

డివిజన్ల సమావేశంలో మంత్రి విడదల రజనీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రానున్న ఎన్నికల్లో ధర్మానికి, అధర్మానికి మధ్య యుద్ధమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజనీ వ్యాఖ్యానించారు. ఆదివారం కొరిటపాడులోని వైసిపి కార్యాలయంలో డివిజన్ బాధ్యులు, కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజలకు జగన్‌పై నమ్మకం ఏమాత్రం సన్నగిల్లలేదన్నారు. గుంటూరు పశ్చిమలో రికార్డు స్థాయిలో విజయం ఖాయం అన్నారు. బిసి మహిళా తొలి సారిగా పశ్చిమనియోజకవర్గంలో పోటీ చేస్తున్నానని తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు. పార్టీ శ్రేణులకు పూర్తి స్థాయిలో అండగా ఉంటానన్నారు. కష్టపడి పనిచేసే ఏ కార్యకర్తను మరిచిపోనని తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్యే మద్దాలి గిరి మాట్లాడుతూ వైసిపి ప్రజాదరణ ఏమాత్రం తగ్గలేదన్నారు. నియోజకవర్గ పరిశీలకుడు రాతంశెట్టి సీతారామాంజినేయులు, పార్టీ నాయకులు ఆనం సంజీవరెడ్డి, బండ్లమూడి రోజారాణి,బోగీసం శిరీష- ప్రసాద్, చల్లా శేషిరెడ్డి, సతీష్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి, బత్తుల దేవానంద్, గనికే ఝాన్సీ రాణి, నల్ల మేకల రవీంద్ర, ఆయా వార్డుల సచివాలయ కన్వీనర్లు, పాల్గొన్నారు.

సందడే...సందడి

(మొదటిపేజీ తరువాయి)

రోడ్లపైకి వచ్చి ట్రాఫిక్‌ను నియంత్రిస్తూ వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు తమ సహచర అధికారులు, సిబ్బందితో కలసి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. వివిధ సంస్థలు, అసోసియేషన్లు వారు ముద్రించిన కేలండర్లు, డైరీలు ఆవిష్కరణలు జరిగాయి. విద్యా సంస్థలు, హోటళ్లు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చర్చిలలో ప్రార్ధనల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు అయ్యారు. నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, చర్చిలు, ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. యువత అదుపు తప్పకుండా పోలీసులు కూడలి ప్రదేశాల్లో పికెట్లు ఏర్పాటు చేశారు.పెట్రోలింగ్ నిర్వహించారు. మహిళలు, యువతుల రంగవల్లులతో ఆలంకరణలో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలు, యువతులు రాత్రి 12 గంటల వరకూ ముగ్గులు, నివాసాల ఆలంకరణలో నిమగ్నం అయ్యారు. మద్యం దుకాణాలు, బార్లు, రెస్టారెంట్‌లకు మరో గంట సమయం పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో మద్యం విక్రయాలు జోరుగా సాగాయి. మద్యం దుకాణాలను రాత్రి 11 నుంచి 12 గంటలవరకు,బార్లు, రెస్టారెంట్లు అర్ధరాత్రి ఒంటి గంట వరకు అనుమతి ఇవ్వడంతో జిల్లాలో మద్యం విక్రయాలు భారీగా పెరిగాయి.

హామీల అమలులో అట్టర్ ఫ్లాప్ : ఆలపాటి

ప్రజాశక్తి తెనాలి :ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో 85 శాతం అమలుకు నోచుకోలేదని, ప్రజలను పూర్తిగా మోసం చేసిన ఏకైక ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో నిలిచిపోతాడని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ధ్వజమెత్తారు. స్థానిక కొత్తపేటలోని పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులతో కలిసి ఆలపాటి మీడియా సమావేశం నిర్వహించారు. 2020లోనే పోలవరం పూర్తి చేస్తామన్న ప్రభుత్వం అడుగు కూడా ముందుకు వేయలేకపోయిందన్నారు. సంపూర్ణ మధ్య నిషేధాన్ని అమలు చేయకపోతే తదుపరి ఎన్నికలలో ఓటే అడగమని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పుడేం బదులిస్తారని ప్రశ్నించారు. ఇక స్థానిక నాయకత్వం విషయానికి వస్తే రోడ్లు అధ్వానంగా ఉన్నాయని కనీసం గుంతలు పూడ్చే తీరిక కూడా లేకుండా వ్యవహరిస్తున్నారన్నారు. పట్టణంలో శాసనసభ్యుల ఇంటికి, ఆయన సొంత కళాశాలకు, తన తండ్రి సమాధికి రోడ్లు వేసుకోగలిగారు గాని ప్రజలకు అవసరమైన రోడ్లు మాత్రం పట్టించుకునే తీరిక లేదని ఎద్దేవా చేశారు. మునిసిపాలిటీ నిధులను దుర్వినియోగం చేస్తూ విగ్రహాల ఏర్పాటు పేరిట హడావుడి చేస్తున్నారని ఆరోపించారు. ఎవరిని వదిలే ప్రసక్తే లేదని అందరి లెక్కలు తేల్చే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మాయమాటలకు మోసపోవద్దు అన్నారు. సమావేశంలో నాయకులు హరిదాసు గౌరీ శంకర్, నన్నపనేని లింగారావు, కె శ్రీనివాసరావు, సయ్యద్ రహమతుల్లా బేక్ తదితరులు పాల్గొన్నారు.

పోటీ కార్మికులతో పనిచేయిస్తే ఊరుకోం

నరసరావుపేటలో కమిషనర్‌ను అడ్డుకున్న మున్సిపల్ కార్మికులు

వాటర్ ట్యాంకుపైకి ఎక్కి నిరసన

కమిషనర్ హామీతో ఆందోళన విరమణ



మున్సిపల్ కమిషనర్ కారుకు అడ్డుగా కూర్చున్న కార్మికులు.



మున్సిపల్ అతిథి గృహం ముందు ఆందోళన చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేటలో పోటీ కార్మికులతో పారిశుధ్య పనులు చేయించాలని ప్రయత్నించిన మున్సిపల్ అధికారులను సమ్మె చేస్తున్న పారిశుధ్య కార్మికులు అడ్డుకున్నారు. 100 మందికి పైగా పోటీ కార్మికులను మున్సిపల్ అధికారులు రంగంలోకి దించడంతో మున్సిపల్ కార్మికులు ఆగ్రహం వ్యక్తంచేశారు. స్థానిక రైల్వే గేటు వద్ద గల మున్సిపల్ అతిథి గహం వద్ద నుండి చెత్త సేకరణకు వెళుతున్న ట్రాక్టర్ లను కార్మికులు (సిఐటియు) అడ్డుకొని గేటుకు అడ్డంగా కూర్చుని నిరసన తెలిపారు. చెత్త ట్రాక్టర్ లు బయటకు రాకుండా మున్సిపల్ అతిథి గహం గేట్లు మూసి నిరసనకు దిగారు. దీంతో కార్మికుల తీరుపై మున్సిపల్ కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీసులకు సమాచారం అందజేశారు. పారిశుద్ధ్య పనులకు సహకరించాలని కార్మికులను పోలీసులు మున్సిపల్ అధికారులు కోరినప్పటికీ తమ పరిధిలో చెత్త తరలించబోమని పోటీ కార్మికులను వెనక్కి పంపే వరకు తగ్గేది లేదని తేల్చి చెప్పారు. దీంతో హడావుడి చేయబోయిన పోలీసుల తీరుపై పలువురు కార్మికులు అతిథి గహంలోని ఓవర్ హెడ్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత దష్ట్యా పారిశుధ్య సహకరించాలని కోరగా మున్సిపల్ కార్మికులు పోటీ కార్మికులను నిలుపుదల చేస్తేనే తాము శాంతియుతంగా సమ్మె శిబిరంలో సమ్మె చేసుకుంటామని సూచించారు. ఒక క్రమంలో మున్సిపల్ అధికారులకు కార్మికులకు తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. బయటకు వెళుతున్న మున్సిపల్ కమిషనర్ ను కార్మికులు కారుకు అడ్డుగా కూర్చొని పోటీ కార్మికులను వెనక్కి తీసుకుంటేనే శాంతియుతంగా సమ్మె శిబిరానికి వెళతామని చెప్పారు. కాసేపు మొండిగా వ్యవహరించిన మున్సిపల్ కమిషనర్ ఎం.రామ్మోహనరావు కార్మికుల డిమాండ్ మేరకు పోటీ కార్మికులను వెనక్కి పంపుతామని హామీ ఇచ్చారు. మున్సిపల్ అతిథిగహం వద్దకు వచ్చిన టిడిపి బాధ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు కమిషనర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమ్మె విచ్ఛిన్న చర్యలు మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు షేక్ సిలార్ మసూద్ మాట్లాడుతూ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను సాధించుకునేందుకు చేస్తున్న పోరాటానికి అధికారులు పోలీసులు సహకరించాలన్నారు.

ప్రజాశక్తి - నరసరావుపేట

తమ న్యాయపరమైన డిమాండ్లను సాధించుకోవాలని మున్సిపల్ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె పలనాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో ఆదివారం 6వ రోజుకి చేరింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సిలార్ మసూద్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులపై వ్యవహరిస్తున్న తీరు అన్యాయమైనది అని అన్నారు. 2019 ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చిన ఇదే ప్రభుత్వం ఆ హామీలు ఒక్కటీ నెరవేర్చకపోగా ఇప్పుడు బెదిరింపు చర్యలకు పాల్పడుతుందని,ఎన్నో విధాలుగా అడ్డంకులుకు గురి చేస్తుందని ఇదే విధానం అనుసరిస్తే రాబోయే ఎన్నికల్లో ఈ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. సమ్మెలో జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి అమరారపు సాల్మన్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయనాయక్ ,నరసరావుపేట మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు టి.మల్లయ్య, నరసరావుపేట మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి డి యోహాను, నవీన్, వి. విజయలక్ష్మి, పి ఏసు, కే ప్రసాద్, సాల్మన్, దీనమ్మ, చిన్న అల్లా బక్షు, సోమశేఖర్ నాయకత్వం వహించారు. ఈ సమ్మెలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

హత్య కేసులో 9 మంది నిందితుల అరెస్ట్

-నిందితులలో మహిళ కూడా

-వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి జనార్ధన రావు

ప్రజాశక్తి-తెనాలి

భార్యాభర్తల మధ్య విభేదాలలో బంధువులు జోక్యం చేసుకోవటంతో జరిగిన హత్య కేసులో 9 మంది నిందితులను అరెస్టు చేసినట్లు డిఎస్పి బి జనార్ధన రావు వెల్లడించారు. రూరల్ గ్రామం కఠెవరంలో ఈనెల 25న గ్రామానికి చెందిన గేరా వాసు (25) హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ నేపధ్యంలో డిఎస్పి పర్యవేక్షణలో రూరల్ సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు కేసును దర్యాప్తు చేశారు. నిందితులను కొలకలూరు, దుగ్గిరాల ప్రాంతాలలో అరెస్టు చేశారు. ఈ కేసులో కటివరం గ్రామానికి చెందిన తోకల అరవింద్ నాగరాజు, మాతంగి ప్రకాష్ తేజ, గోళ్ళ జయంత్, కంచర్ల ప్రవీణ్, కోట రవికుమార్, తోకల మేరి, తోకల ప్రసాదరావు, కొండ్రు జీవన్, కొండ్రు కేశవ్ అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు. స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్లో ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో డిఎస్పి మాట్లాడుతూ కఠెవరం గ్రామానికి చెందిన గారా వాసు, వెన్నెల ఇరువురు నాలుగేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. ఈనెల 25న వెన్నెల తండ్రి అబ్రహం, కుమార్తె అల్లుడిని చూసేందుకు ఇంటికి వచ్చాడు. ఇటీవల కాలంలో వాసు తల్లి అస్వస్థతకు గురి కావడంతో ఆమెకు సపర్యలు చేయడంతో పాటు ఇంటి పనులు కూడా వెన్నెల చేస్తుండటం, వాసు అప్పుడప్పుడు మద్యం సేవించి వెన్నెలను హింసించడం వంటి ఘటనలపై వారు వాసును ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో మామ అల్లుళ్ళ మధ్య వాగ్వివాదం జరిగింది. వెన్నెలను పుట్టింటికి పంపాల్సిందిగా కోరినప్పటికీ వాసు దానికి అంగీకరించలేదు. చేసేదిలేక తిరిగి వెళ్లిన అబ్రహం అదే గ్రామంలో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లి విషయం తెలిపాడు. దీంతో వారంతా వాసు పై దాడి చేసేందుకు ఇంటికి రాగా అప్పటికే వాసు పరారీలో ఉన్నాడు. దాదాపు అర్ధరాత్రి సమయంలో వాసు ఇంటికి రాగా, అక్కడే మాటు వేసి ఉన్న బంధువులు వారి వెంట తెచ్చుకున్న మారణాయుధాలతో వాసు పై దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన వాసును ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. వాసు మతి చెందడంతో ఈ ఘటనలో పాల్గొన్న నిందితులంతా పరారయ్యారు. పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి నిందితులను అరెస్టు చేశారు. సమావేశంలో రూరల్ సీఐ శ్రీనివాసరెడ్డి, ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.



అరెస్టు చేసిన నిందితులతో డిఎస్పి, సీఐ, ఎస్ఐ



ముగ్గురునిందితుల అరెస్టు

మహిళలపై దాడి చేసి ఆభరణాల చోరీ కేసు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్థానిక అరండల్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల కాలంలో జరిగిన వరుస దొంగతనం కేసులలో ముగ్గురు నిందితులను ఆదివారం పోలీసులు అరెస్టు చేశారు. పిడుగురాళ్ల లెనిన్ నగర్‌కు చెందిన కుంచపు దుర్గాప్రసాద్, గుంటూరు రాజీవ్‌గాంధీ నగర్‌కు చెందిన బత్తుల అశోక్ కుమార్, మున్నంగి ప్రియాంకను అరెస్టు చేశారు. గుంటూరు శ్రీనగర్ 8 వ లైన్ నందు నివాసం ఉంటున్న చేగు శ్రీదేవి అనే మహిళ, తాను ఉంటున్న ఇంటిలోనే "దేవి శారీస్ రెడీమేడ్ డ్రెస్సెస్" బట్టల షాపు నడుపుకుంటూ జీవిస్తుండగా డిసెంబరు 8వ తేదీన ఇద్దరు యువకులు వచ్చి బట్టలు కొంటున్నట్టు నటించి శ్రీదేవిపై దాడి చేసి కొంత నగదు, బంగారు చెవి పోగులు తస్కరించారు. అలాగే శ్రీనగర్ ఏడోలైనులో నివాసం ఉంటే ఇల్లు అద్దెకు కావాలనే నెపంతో గత నెల 22వ తేదీన ఆమె ఇల్లు చూపిస్తుండగా ముగ్గురు కలిసి దాడి చేసి ఆమె వద్ద ఉన్న బంగారు ఆభరణాలు దొంగిలించి పారిపోయారు. అరండల్ పేట పోలీసులు కేసు దర్యాప్తును వేగవంతం చేసి నిందితులను అరెస్టు చేశారు.



మైనార్టీలకు ప్రాధాన్యత ఇవ్వండి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రానున్న ఎన్నికల్లో ముస్లింలకు తగిన ప్రాధాన్యత ఇచ్చి జనాభా దమాషా ప్రకారం సీట్లు కేటాయించాలని గుంటూరు చంద్రమౌళీనగర్‌లో ఆదివారం జరిగిన జిల్లా మైనార్టీల సంఘం సమావేశం టిడిపి అధినేత చంద్రబాబు నాయుడ్ని కోరింది. జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ గని అధ్యక్షతన గుంటూరు పార్లమెంటులోని ఏడు నియోజకవర్గాలలో ముస్లింలకు ఎక్కువ సీట్లు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో గుంటూరు పార్లమెంట్ మైనార్టీ కార్యవర్గ సభ్యులు షేక్ లాల్ వజీర్,షేక్ చిన్న బాజీ, షేక్ బాజీ మాస్టర్, మహమ్మద్ మోసిన్, షేక్ కాలేషా, షేక్ జాన్ సైదా, షేక్ ఫారుక్ అహ్మద్,షేక్ జిలాని, షేక్ మహమ్మద్ భాష, మహమ్మద్ రఫీ, షేక్ మస్తాన్ వలీ, షేక్ సిలార్ తదితరులుపాల్గొన్నారు.

కొత్త ఏడాది.. 'స్వాగత సుందరి'

ప్రజాశక్తి-వినుకొండ

ప్రజలకు కొత్త సంవత్సరం-2024 శుభాకాంక్షలు చెబుతు 'స్వాగత సుందరి' చిత్రాన్ని పట్టణానికి చెందిన ప్రముఖ చిత్రకారులు బొడ్డుచర్ల ప్రసాద్‌రావు చిత్రించారు. ఆయన్ను పలువురు మెచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం అందరికీ సంతోషాన్ని ఇవ్వాలని కోరుకుంటూ ఈ బొమ్మ గీసినట్లు చెప్పారు.



సిపిఎం కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణలోపాల్గొన్న నాయకులు

కార్మిక,కర్షక, పీడిత వర్గాల పక్షాన సిపిఎం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

స్థానిక కోటప్పకొండ రోడ్డులో సిపిఎం కార్యాలయ ప్రాంగణంలో నూతన భవన నిర్మాణం చేపట్టనున్న నేపథ్యంలో సిపిఎం కార్యాలయాన్ని సమీపంలోని అద్దె భవనంలోకి తరలించారు. ఈ సందర్భంగా ఆదివారం నూతన అద్దె భవన ప్రాంగణం వద్ద సిపిఎం జెండాను సీనియర్ నాయకులు షేక్ మస్తాన్ వలి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వాలను నిలదీస్తూ ప్రజా సంక్షేమం కోసం సిపిఎం పాటుపడుతుందన్నారు. కార్మిక, కర్షక, పీడిత వర్గాల గొంతుకై ప్రజా శ్రేయస్సుకై సిపిఎం పని చేస్తోం దన్నారు. ఆయా వర్గాల కోసం సిపిఎం గత పోరాటాల చరిత్రను వివరించి రానున్న రోజుల్లో పోరాటాలను ఉదతం చేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేస్తామన్నారు. నేటి రాజకీయ పార్టీలు కార్పొరేట్లకు లాభాలు కటపెట్టేలా కార్మికులను కర్షకులను చిరు ఉద్యోగుల హక్కులు కాలరాస్తూ వ్యవహరిస్తుండటం సిగ్గుచేటన్నారు. కేరళలో సిపిఎం పాలన దేశానికి ఆదర్శంగా ఉందని వ్యవసాయ రంగానికి ఎన్నో రాయితీలతో ప్రోత్సహిస్తుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి షేక్ సిలార్ మసూద్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అనుముల లక్ష్మీశ్వరరెడ్డి,వై రాధాకృష్ణ,ఏపూరి గోపాలరావు, ఎస్.ఆంజనేయ నాయక్, జి.రవిబాబు, జిల్లా కమిటీ సభ్యులు గుంటూరు మల్లేశ్వరి, డి శివకుమారి, కె. హనుమంత రెడ్డి, మహిళా నాయకులు ఫాతిమా, నాగమ్మ భాయ్, నాయకులు రబ్బాని, సుభాష్ చంద్రబోస్, సుభాని పాల్గొన్నారు.



సిపిఎం జెండాను ఆవిష్కరిస్తున్న సీనియర్ నాయకులు షేక్ మస్తాన్ వలి



నాగార్జున సాగర్ లో పర్యాటకుల సందడి

ప్రజాశక్తి-విజయపురిసౌత్

ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జున సాగర్, విజయపురిసౌత్ లో ఆదివారం పర్యాటకుల సందడి నెలకొంది. సెలవు దినంతో పాటు నూతన సంవత్సరం కావడంతో రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు భారీగా సాగర్ ను సందర్శించారు.స్థానిక లాంచీ స్టేషన్ నుంచి లాంచీలలో పర్యాటకులు కొండకు చేరకొని మ్యూజియంలో ఉన్న బుద్దిని ప్రతిమలు,రాతి పనిముట్లు, మట్టి కుండలు,9 అడుగుల బుద్ధుని పాలరాతి విగ్రహం, మహాస్తూపం, అశ్వమేధయాగశాల,స్నానాల గట్టు, బోధి వృక్షాన్ని సందర్శించారు.అనంతరం పర్యాటక ప్రాంతాలైన అనుపు,ఎత్తిపోతలను తిలకించారు.



వినుకొండలోని కర్నూలు -గుంటూరు రహదారిపై కుర్చీలాట ఆడుతున్న అంగన్వాడీలు



మాచర్లలో దీక్షా శిబిరంలో అంగన్వాడీలు

నమ్మినందుకు నడి రోడ్డుపై కూర్చోబెట్టారు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనాలు అప్పటి వరకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ కంటే ఇస్తానన్న వేతనాలు రూ.5 లక్షల గ్రాట్యుటీ అమలు చేసే వరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తామని అంగన్వాడీ యూనియన్ ప్రభుత్వాన్ని హెచ్చరించింది. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని గాంధీ పార్క్ వద్ద అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 21వ రోజుకు చేరుకుంది. నరసరావుపేటలోని ధర్నా చౌక్ వద్ద ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో లబ్ధిదారులు, పిల్లలతో అంగన్వాడీలు కోలాటం, కుర్చీలాట ఆడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షురాలు కెపి మెటిల్డాదేవి మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి అనేకమార్లు విన్నవించినా పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇటీ వల అధికారం చేపట్టిన కాంగ్రెస్ అంగ న్వాడీలకు రూ.18 వేలు వేతనాలు ఇచ్చేం దుకు సన్నాహాలు చేస్తోందని, అదే జరిగితే ఏపిలో రూ.19 వేలు చెల్లించాల్సి వస్తుందని అన్నారు. అవసరమైతే పోరా టాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చ రించారు. ఎఐటియుసి రాష్ట్ర సహాయ కార్యదర్శి హెల్డా ఫ్లారిన్స్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వంగి వంగి దండాలు పెట్టే ప్రజా ప్రతినిధులు అధికారంలోకి వచ్చాక కనీసం విన్నవించే సమస్యలు వినే పరిస్థితి కనిపించడం లేదని అన్నారు. దీనికి ఉదాహరణ వినుకొండ ఎమ్మెల్యే బొల్లా ప్రవర్తనే అన్నారు. కార్మికులు ఉద్యోగుల హక్కుల పోరాటం చేసే కార్మిక సంఘాల నాయకులపై దురుసుగా ప్రవర్తించడం తగదన్నారు. వైసిపి ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పేలా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రజలను చైతన్య పరుస్తామన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు లుదియా,ఖాసీంబి, కవిత, కృష్ణవేణి, హసీనా, సాయి, ఏఐటియుసి నాయకులు కళావతి, సౌభాగ్యం, జ్యోతి, హసీనా తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

అంగన్వాడి సమస్యల పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడి కేంద్రాల వద్ద ఆటపాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కబడ్డీ పోటీలు నిర్వహించి నిరసన తెలిపారు. మండలంలోని జానపాడులో అంగన్వాడి కేంద్రం పరిధిలో విద్యార్థులతో కబడ్డీ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త షేక్ హజ్ర విద్యార్థులు షేక్ ఆసిఫ్,షేక్ అబ్దుల్,షేక్ జబీర్,షేక్ అన్వర్,షేక్ నజీర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

కక్ష సాధింపు చర్యలకు కేరాఫ్ అడ్రస్ గా మారిన ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి అంగన్వాడీలు చేస్తున్న న్యాయమైన నిరవధిక నిరాహార దీక్ష కనిపించదని నల్లమడ రైతుసంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహనరావు విమర్శించారు. నిరాహార దీక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించిన అనంతర మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఖరిలో ఎలాంటి మార్పు రాకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. ఈ పోరుకు తమ పూర్తి మద్దతు ప్రకటించారు. అనంతరం సిఐటియు మండల కన్వీనర్ పేరుబోయిన వెంక టేశ్వర్లు, యూనియన్ అధ్యక్షురాలు జి.సావిత్రి మాట్లాడారు. శిబిరంలో ఉన్న అంగన్వాడీలో రెండు టీములుగా.. ప్రభుత్వ టీమ్, అంగన్వాడీల టీమ్‌గా ఏర్పడి కబడ్డీ ఆడారు. మ్యూ జికల్ చైర్ ఆటను ఆడారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఎం.రాధాకృష్ణ కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి జి.నాగేశ్వరరావు పాల్గొని పూర్తి మద్దతు తెలిపారు.



నరసరావుపేటలో అంగన్వాడీలకు మద్దతు తెలుపుతున్న లబ్ధిదారులు.. వారి పిల్లలతో యూనియన్ నాయకులు



చిలకలూరిపేటలో..



పిడుగురాళ్లలో..

ప్రజాశక్తి-వినుకొండ

దీక్షా శిబిరం వద్ద ఆటాపాట కార్యక్రమం లో భాగంగా కర్నూలు -గుంటూరు రహదారిపై అంగన్వాడి సమ్మెకు మద్దతుగా కార్యకర్తలు కుర్చీలాటలు నిర్వహించారు.ఎస్ టి యు పల్నాడు జిల్లా ఏపీ ప్రధాన కార్యదర్శి చంద్రజిత్ యాదవ్, ఈ రామకోటయ్య పల్నాడు జిల్లా కార్యదర్శి ఎం.మరియదాసు, అదనపు జిల్లా కార్యదర్శి ప్రకాష్ హాజరై సమ్మెకు మద్దతు తెలిపారు. రామకోటయ్య, మాట్లాడుతూ ఆడవాళ్లు ఇల్లు వాకిలి కుటుంబం వదిలి 20 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం ప్రభుత్వం ఇంతవరకూ స్పందించక పోవడం దారుణం అన్నారు. చంద్రజిత్ యాదవ్ మాట్లాడుతూ కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వడం న్యాయమని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఏ ఎల్ ప్రసన్నకుమారి సెక్టార్ లీడర్లు మున్ని, పి. ఉమాశంకరి, నాగజ్యోతి, ఏసు మాణిక్యం, హరిత, జి. పద్మ, తదితరులు పాల్గొని నిరసన తెలిపారు.

ప్రజాశక్తి-మాచర్ల

సమ్మె బాట పట్టిన అంగన్వాడీ టీచర్లు ఆయాలు ఆదివారం కూడా సమ్మె శిబిరం లోనే గడిపారు ఆదివారానికి వారు చేస్తున్న సమ్మె 20వ రోజుకు చేరింది. ఆదివారం సమ్మెలో అంగన్వాడి టీచర్లు, ఆయాలు ఉషారాణి,శివకుమారి,కోటేశ్వరి,మల్లేశ్వరి, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ బాధ్యతలను పక్కనపెట్టి పిల్లలను కూడా ఇంటిదగ్గర వేరే వారికి అప్పగించి 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సమ్మె శిబిరంలోని కూర్చుంటున్న అంగన్వాడీల పోరాట పటిమకు అందరూ అభినందనలు తెలియ జేస్తున్నారు

కనీసవేతం ఇవ్వండి



సుబ్బాయమ్మ
సత్తెనపల్లి మండలం,
కంకణాలపల్లి ఆయా

ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చాక మా గురించి పట్టించుకోవట్లేదు. జీతం నెలకు రూ.500 నుండి పని చేస్తున్నాము. ఇవాళ అన్ని రకాల ధరలు పెరిగాయి. ఆ ధరలకు అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనం రూ. 26 వేలు ఇచ్చేందుకు ప్రభుత్వానికి మనసు రావట్లేదు. మా సమస్యలు పరి ష్కారమయ్యే వరకు పోరాటం చేస్తాం.

కుటుంబం ఎలా గడపాలి?



గనుపల్లి బ్యూల
సత్తెనపల్లి
మండలం,
బగబండ్ల ఆయా

ఆయాగా పని చేస్తున్న నాకు జీతం రూ. 7,000 ఇస్తున్నారు. పెరిగిన ధరలతో కుటుంబం ఎలా గడపాలి?పొలం పనికి వెళ్తే రూ.400 ఇస్తున్నారు. మేము ఎనిమిది గంటలకు ఇంటింటికి వెళ్లి పిల్ల లను సెంటర్‌కి పిలుచుకొస్తున్నాం. సెంటర్‌ను శుభ్రం చేస్తున్నాము. ఎన్ని చేస్తున్నా ప్రభుత్వం మా సమస్యలను మాత్రం పట్టించు కోట్లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని మా సమస్యలు పరి ష్కరించాలి.

హామీ ఇచ్చి పట్టించుకోవట్లేదు



వి.నాగమణ
అంగన్వాడీ టీచర్
బ్రాహ్మణపల్లి

సమ్మె చేస్తున్న టెంటు ముందు నుండి ఎమ్మెల్యేలు ,ఎంపిలు,మంత్రులు కారులో పోతున్నారు తప్ప , మా వైపు కన్నెత్తి చూడడం లేదు. ఎన్నికలప్పుడు వచ్చి తెలం గాణలో కంటే అదనంగా వేతనాలు ఇస్తామని జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చి, ఇప్పుడు మా గోడు పట్టించు కోవట్లేదు. 2015 నుండి బిఎ బిల్లులు ఒక్కొక్కరికి రూ.50,000 చొప్పున ఇవ్వాలి. ఆ బిల్లులు వెంటనే చెల్లించాలి. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయానిపక్షంలో తగిన మూల్యం చెల్లిస్తారు.

మా సమస్యలు పరిష్కరించండి



గుజ్జర్లపూడి సుజాత
సత్తెనపల్లి ప్రాజెక్టు అధ్యక్షులు

మేము ఒక్కరం చేసే పని ప్రభుత్వం 9 మందితో చేయిస్తున్నా వారి వల్ల కావడం లేదు. ఎంత కష్టపడి చేస్తున్నామో ఇప్పుడు ప్రభుత్వానికి అర్థమవుతుంది. ఇప్పటికైనా ముఖ్యమంత్రి దిగివచ్చి మా సమస్యలు పరిష్కరించాలి. (ప్రజాశక్తి - సత్తెనపల్లి)

సమ్మె కేంద్రాల్లో అంగన్వాడీల ఆటా-పాటా


దుగ్గిరాల సమ్మె శిబిరంలో మాట్లాడుతున్న పాశం రామారావు


కొల్లిపరలో కబడ్డీ

ప్రజాశక్తి-తెనాలిరూరల్ :అంగన్వాడీలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 20వ రోజుకు చేరుకుంది. స్థానిక విఎస్ఆర్ కళాశాల ఎదురుగా నిర్వహి స్తున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు సందర్శించి, అంగన్వాడీల సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు. అంగన్వాడీలు కోరుతున్న న్యాయమైన డిమాండ్లు హేతుబద్ధంగా ఉన్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే వారికోర్కెలను భూతద్దంలో చూస్తుందన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాలు ప్రకారం గ్రాట్యుటీ ప్రకటించాలన్నారు. కనీస వేతనం రూ 26వేలు చేయాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ రాక్షసపాలన చేస్తున్న నాయకులను ఎండకట్టారు. సిపిఎం తరపున 18 మండలాల్లో పర్యటించి అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలుపుతామన్నారు. సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం దిగిరాకపోతే ఉద్యమస్ఫూర్తిని నింపి అంగన్వాడీలు, మున్సిపల్ కార్మికులతో కలసి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం అంగన్వాడీలు ముగ్గులు పోటీలు నిర్వహించారు. జానపద గేయాలతో ఆలపించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొల్లిపర బాబుప్రసాద్, షేక్ హుస్సేన్ వలి ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎవిఎన్ కుమారి, పి పావని, ఎలిజబెత్, రంగపుష్ప, విజయలక్ష్మి, జి సరోజిని తదితరులు పాల్గున్నారు.


తాడేపల్లిలో కొంగుచాచి యాచిస్తూ నిరసన

ప్రజాశక్తి-దుగ్గిరాల : సమ్మె రాజ్యాంగం కల్పించిన హక్కు అని గత 20 రోజుల నుండి అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు తమ పూర్తి మద్దతు తెలుపుతున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. మండల కేంద్రం దుగ్గిరాల లోని అంగన్వాడీలు నిరసన చేస్తున్న శిబిరం వద్దకు ఆదివారం ఆయన వచ్చి సమ్మెకు పూర్తిస్థాయిలో మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు జెట్టి బాలరాజు, శ్రీనివాసరావు, అంగన్వాడీలు జయ సునీత సరస్వతి నాగమణి మీనా రిజ్వానా తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొల్లిపర : మండల కేంద్రమైన కొల్లిపర కచేరి వద్ద ఏర్పాటుచేసిన అంగన్వాడీ దీక్షా శిబిరంలో అంగన్వాడీలు, ఆయాలు కోకో, కబాడ్డీ, వీరి వీరి గుమ్మడి పండు వీరు పేరేమిటి లాంటి ఆటపాటలు సాంసస్కృతిక కార్యక్రమాలతో తమ నిరసనను తెలియజేశారు. ఈ కొత్త సంవత్సరంలో నైనా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తమ న్యాయమైన కోర్కెలు నెరవేర్చాలంటూ వారు కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు నిర్మల జ్యోతి వల్లభాపురం ఇమాని సువార్త అరుణ జ్యోతి శ్రీదేవి ఉదయ్ కుమారి పున్నమ్మ మరియా దేవి సీతమ్మ అనిత తదితరులు పాల్గొన్నారు.


పెదనందిపాడులో వినూత్న నిరసన

ప్రజాశక్తి-గుంటూరు

వేతనాల పెంపు, గ్రాట్యుటీ అమలు తదితర డిమాండ్లతో అంగన్‌వాడీల సమ్మె ఆదివారంతో 20వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఎదుట సమ్మె శిబిరంలో యూనియన్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా అంగన్‌వాడీలు ఆట- పాట కార్యక్రమం నిర్వహించారు. రెండు జట్లుగా ఏర్పడి కబడ్డీ ఇడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.దీప్తి మనోజ, నగర ప్రధాన కార్యదర్శి టి.రాధ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలన్నారు. సమస్య పరిష్కరించే వరకూ సమ్మె విరమించేది లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు టి.రాధ, చిన్న వెంకాయమ్మ, బాజిబి, ఝాన్సీ పాల్గొన్నారు. సిఐటియు గుంటూరు నగర తూర్పు ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి దేవరకొండ శ్రీనివాస్ పాల్గొని మద్దతు తెలిపారు.

ప్రజాశక్తి -తాడికొండ : తాడికొండ సమ్మె శిబిరం వద్ద కబడ్డీ ఆడి అంగన్వాడీలు నిరసన తెలిపారు. అంగన్వాడీలకు మద్దతుగా సీఐటీయూ మండల అధ్యక్షులు గాంధీ రాంమోహనరావు, రైతు సంఘం నాయకులు చింతల భాస్కరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు: అంగన్వాడి కార్యకర్తలు ,సహాయకులు చేస్తున్న సమ్మెకు అమరావతి జేఏసీ నాయకులు పువ్వాడ సుధాకరరావు, అమరావతి బహుజన ఐకాస కన్వీనర్ పోతుల బాలకోటయ్య మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అమరావతి ఉద్యమానికి అండగా ఉన్న అంగన్వాడీలకు అమరావతి జెఎసి, బహుజన ఐకాసా మద్దతుగా ఉంటాయని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమరావతి ఉద్యమంపై వ్యవహరిస్తున్న నిర్లక్ష్య వైఖరినే అంగన్వాడీల సమ్మె పట్ల ప్రదర్శిస్తోందని అన్నారు. అంగన్వాడీలతో కలిసి ప్రత్యక్ష పోరాటానికైనా తాము సిద్ధమని చెప్పారు. కార్యక్రమంలో సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజు, ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్ష,కార్యదర్శి స్వర్ణ లత, కరిమూన్, అన్నామణి, రజనీ,రైతు కంచర్ల గాంధీ పాల్గొన్నారు.


మంగళగిరిలో


మేడికొండూరులో

ప్రజాశక్తి మేడికొండూరు : మేడికొండూరులో అంగన్వాడీ వర్కర్స్ వంట వార్పు, ఆటపాటల ద్వారా తమ నిరసనను తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల సిఐటియు నాయకులు బాషా, పలువురు అంగన్వాడి వర్కర్స్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి మంగళగిరి :అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీల యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 20 రోజుకు చేరింది. ఈ సందర్భంగా అంగన్వాడీలు అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు వినేలా, రుక్మిణి, తిరుపతమ్మ, సుహాసిని, మేరీ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్ : పెదనందిపాడు, కాకుమాను మండల కేంద్రాల్లో అంగన్వాడీలు చేస్తున్న సమ్మె ఆదివారం నాటికి 20 రోజుకు చేరుకున్నది పెదనందిపాడు లో అంగన్వాడీలు కబాడ్డీ, చెమ్మచెక్క ఆటలు ఆడి నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన కాకుమానులో గాంధీ మార్గాన్ని అనుసరిస్తూ చెడు వినవద్దు చెడు చూడొద్దు చెడు చూడొద్దు అంటూ అంగన్వాడీలు తమ నిరసనలు వ్యక్తం చేశారు.

ప్రజాశక్తి-తాడేపల్లి: అంగన్‌వాడీ చెల్లెమ్మలు జగనన్న ముందు కొంగు చాచి అర్థించారు. తమ జీతాలు పెంచాలని కోరారు. అధికారంలోకి రాక ముందు తాను వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తానని హామీనిచ్చిన జగనన్న ఇప్పటికైనా తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వేముల దుర్గారావు, అంగన్‌వాడీలు సిహెచ్.సరళ, ఎస్‌కె ఫాతిమ, సబిత, మాణిక్యం, సుజాత, వరలక్ష్మి, రమణ, కిరణ్మయి, శ్రీదేవి, కృష్ణవేణి, కుమారి, నాగలక్ష్మి, వైదేహి, మరియమ్మ పాల్గొన్నారు.


తెనాలిలో


తుళ్లూరులో


మాట్లాడుతున్న షిరేన్ బేగం

బాలికా విద్యను ప్రోత్సహించాలి

- మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ యండి షిరేన్ బేగం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక వెంకటేశ్వరా విజ్ఞాన మందింలో మిల్లట్ స్కూల్ 11వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి ఎస్.కె.షిరేన్ బేగం హాజరై మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లల విద్య, ఉద్యోగాలలో పురోగతి సాధించటానికి అందరూ కృషి చేయాలని అన్నారు. పిల్లలను మధ్యలోనే చదువులు ఆపకుండా, ఉన్నత విద్యవైపు ప్రోత్సహించాలని సూచించారు. సమాజ అభివృద్ధి అక్షరాస్యత శాతం పెరుగుదలపై ఆధారపడి ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సైంటిస్ట్ డాక్టర్ అబ్దుల్ వాసే మొహ్మద్ పాల్గొని ప్రసంగించారు. డిప్యూటీ మేయర్ నూరి ఫాతిమా పాల్గొని విద్యార్థులను అభినందించారు.కరస్పాండెంట్ ఎస్.కె.నాజిమున్ని, స్కూల్ డైరెక్టర్ మొహమ్మద్ అబిద్ భాష, ప్రిన్సిపాల్ డాక్టర్ రోషన్ జమీర్ కార్యక్రమాలను పర్యవేక్షించారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు, జెవివి నాయకులు

జెవివి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు

జన విజ్ఞాన వేదిక నూతన సంవత్సరం 2014 క్యాలెండర్‌ను ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ఆదివారం స్థానిక బ్రాడీపేటలోని యుటిఎఫ్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో శాస్త్రీయ ధృక్పదాన్ని ప్రచారం చేయాలని, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్య పరిచాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర అధ్యక్షులు కె.రామారావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.జాన్‌బాబు, బి.ప్రసాద్, డాక్టర్ ఎ.సత్యనారాయణ ప్రసాద్, జి.వెంకటరావు, బి.శంకర్‌సింగ్, ఉదయభాస్కర్, యం.బోసుబాబు, కెవిఎస్ దుర్గా ప్రసాద్, అక్షయ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దేవానంద్‌రెడ్డి

నవీన పాఠశాల విద్యా సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-గుంటూరు

గత నాలుగు దశాబ్దాలుగా, అత్యంత మారుమూల ప్రాంతంలో పాఠశాలను స్థాపించి పేద మధ్యతరగతి వర్గాల పిల్లలకు విద్యా బోధనతో వేలాది మంది కుటుంబాలను తీర్చిదిద్దిన నవీన పాఠశాల యాజమాన్య విద్యా సేవలు ప్రశంసనీయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాఠశాల విద్య పరీక్షల విభాగం డైరెక్టర్ దేవానంద రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక నగరాలు నవీన పాఠశాల 44వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవానందరెడ్డి మాట్లాడుతూ విద్యా బోధనలలో వినూత్న మార్పులు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. మార్పులకు అనుగుణంగా విద్యార్థులను బోధనతో పాటు కంప్యూటర్, ఇంగ్లీషు, క్రీడలు సాంస్కృతిక అంశాలలో ప్రాధాన్యత నివ్వాలని కోరారు. సభకు అధ్యక్షత వహించిన చైర్మన్ ఏరువ చిన్నపరెడ్డి మాట్లాడుతూ బోధనలో రాజీ పడకుండా విద్యార్థుల సమగ్ర వికాసానికి దశాబ్దాలుగా కషి చేస్తున్నట్లు తెలియజేశారు.ఈ సందర్భంగా గత సంవత్సరం పదవ తరగతిలో 500పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు పతకాలు బహుకరించారు. కార్యక్రమంలో పాఠశాల కో చైర్మన్ వై.చిన్నమ్మ, హెచ్‌ఎం వై.నవీన్‌రెడ్డిమాధవి, ఆనందరెడ్డి సునీత, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'జగనన్నకు చెబుదాం' నేడు రద్దు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ మరియు పోలీసు కార్యాలయాలలో నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమం నూతన సంవత్సరం సందర్భంగా రద్దు చేసినట్లు ఆయా కార్యాలయ వర్గాలు ఆదివారం వేర్వేరు ప్రకటనలలో పేర్కొన్నారు. ఆయా సమస్యలు పరిష్కారం కోసం వచ్చే కక్షిదారులు సహకరించాలని కోరారు. అదే విధంగా పల్నాడు ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

'జల జీవన్ మిషన్' నిధులు రూ.83 లక్షలు విడుదల

ప్రజాశక్తి-రెంటచింతల

జలజీవన్ మిషన్ పథకం ద్వారా మండలంలోని వివిధ గ్రామాల్లో ఇంటింటికి టాప్ కనెక్షన్ చేసే నిమిత్తం 83 లక్షల విడుదలైనట్లు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేంద్ర రెడ్డి తెలిపారు జెట్టిపాలెం గ్రామానికి 20 లక్షలు 250 ట్యాప్ లు మిట్టగుడిపాడు గ్రామానికి 15 లక్షలు 200 ట్యాప్ లు మంచికల్లుకు 33 లక్షలు 350 ట్యాప్ లు ఏర్పాటు చేస్తామన్నారు.

నేటి నుంచి పోలీసు యాక్ట్ అమలు

ప్రజాశక్తి- రెంటచింతల

నేటి నుంచి మండలంలోని 11 గ్రామాల్లో పోలీస్ యాక్ట్ అమలులోకి వచ్చిందని ఎస్ఐ శామ్యూల్ రాజీవ్ కుమార్ చెప్పారు ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ చట్టం ప్రకారం వివిధ రాజకీయ పార్టీలు ధర్నాలు, రాస్తారోకోలు, సమ్మెలు, నిరసనలు వ్యక్తం చేయడానికి వీలు లేదన్నారు ఒకవేళ ఎవరైనా చేయాలనుకుంటే ముందుగా పోలీస్ అనుమతి తప్పనిసరి అని లేనిపక్షంలో చట్టం తన పని చేసుకుని పోతుందని స్పష్టం చేశారు.



యుటిఎఫ్ కేలండర్, డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-రాజుపాలెం

2024 యు.టి.ఎఫ్ నూతన కేలండర్, డైరీను స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖాధికారులు మల్లికార్జునశర్మ, నరసింహారావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల శాఖ ఇన్‌ఛార్జి, సీనియర్ నాయకులు కె. గణేష్ కుమారి, కె. కిషోర్, ఎస్‌డి గౌస్ మొహిద్దీన్, కె. శ్రీని వాస్, కె.రత్తయ్య, ఎస్. బాలాజి నాయక్, బి. ఫణి కుమార్, డి. శ్రీనివాసరావు, శ్రీ టి. నాగ రామారావు, పి.సునీల్ దత్తు, ఎస్‌కె అల్లా బక్షు, పి.నేతాజీ పాల్గొన్నారు.

పార్కింగ్, వసతి గృహం కోసం 108 సిబ్బంది వినతి

ప్రజాశక్తి-సత్తెనపల్లి



సత్తనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో పని చేస్తున్న 108 వాహనాల సిబ్బంది పార్కింగ్ , వసతి గృహంకోసం గవర్నమెంట్ హాస్పటల్ సూపర్డెంట్ లక్ష్మణరావు కు , అభి వృద్ధి కమిటీ డైరెక్టర్ రామకృష్ణకు ఆదివారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా108 చౌదకుడు కిరణ్ మాట్లాడుతూ 108 వెహికల్ కు సరైన పార్కింగ్, వెయిటింగ్ రూమ్ ఇవ్వాల్సిందిగా వినతిపత్రం అందజేసి నట్లు చెప్పారు. తెలియజేశారు. కొత్త రామకృష్ణ మాట్లా డుతూ పై అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు.హాస్పటల్ సూపరింటెండెంట్ లక్ష్మణరావు మాట్లా డుతూ వినతి పత్రాన్ని పైఅధికారులకు పంపి పార్కింగ్ ప్లేస్ ని కేటాయిస్తామని అన్నారు.

అర్ధనగ్నంగా కార్మికుల నిరసన



దాచేపల్లిలో..

ప్రజాశక్తి-దాచేపల్లి

పారిశుధ్ధ్య కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని ఆరవ రోజు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రెసిడెంట్ సామేలు మాట్లా డుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారానికి రాకముందు పాదయాత్ర సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి పనులకు నెలకు లక్ష రూపాయల జీతం ఇచ్చిన ఎవరో చేయరని తాను అధికారంలోకి వస్తే కాంట్రాక్టు ఉద్యోగులను పరిమాణం చేస్తానని హామీ ఇచ్చి నేడు మాట తప్పారని విమర్శించారు. ఇప్పటికైనా కార్మికుల సమస్యల పరిష్కరించాలని కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని మొదలైన డిమాండ్లు చేశారు. కార్యక్రమంలో పారిశుధ్ధ్య కార్మికులు కె. ఏభూ, సామేలు, కే వెంకటేశు, వి సురేషు లాజరు నాగేశ్వరరావు మరియదాసు, ఎం.శివకృష్ణ, ఎం.మర్యాద,మరియమ్మ, భూలక్ష్మి పి.కోటేశ్వరమ్మ పాల్గొన్నారు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల



పిడుగురాళ్లలో

పట్టణంలో పారిశుధ్ధ్య కార్మికులు గత ఆరు రోజులుగా సమ్మెను కొనసాగిస్తుంటే ఆదివారం తెల్లవారుజామున పోటీ కార్మికులను తీసుకొొచ్చి పనిచేయిస్తుంటే పారిశుద్ధ కార్మికులు తమ పొట్ట కొట్టొద్దని వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు రోజులుగా మేము సమ్మె చేస్తుంటే సమస్య పరిష్కరించకపోగా పోటీ కార్మికులను దించటం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పంతానికి పోకుండా తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం కళ్లకు నల్ల రిబ్బన్లు ధరించి సమ్మెను కొన సాగించారు. సిఐటియు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు పారిశుధ్ధ కార్మికులు ప్రతాపు, కొండలు బ్రహ్మయ్య, నాగేశ్వరరావు, మార్తమ్మ, ఏరమ్మ, జయేంద్ర, లక్ష్మి అనంతలక్ష్మి పార్వతి, సురేంద్ర, వినోద్, సీతారామయ్య పాల్గొన్నారు.



ప్రజాశక్తి-మాచర్ల

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు చేసిన వాగ్దానాలను అమలు చేయాలని కార్మికులు డిమాండ్ చేశారు. సమ్మెలో కార్మిక సంఘం నాయకులు కొమర రమణ, అనసూయ, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

హామీలు అమలు చేయకుండా మోసం



బుక్ లెట్ విడుదల చేస్తున్న కన్నా లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

పాదయాత్రలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలను మోసం చేశాడని సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ ఆరోపించారు. సత్తెనపల్లి రఘురాం నగర్ లో ఉన్న కన్నా కార్యాలయంలో నవరత్నాలు నవ మోసాలు బుక్ లెట్ ను ఆదివారం విడుదల చేశారు. ఈసందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఇచ్చిన హామీల్లో 15 శాతం మాత్రమే అమలు చేశారని అన్నారు. 85శాతం హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. జ్యాబ్ క్యాలెండర్ ను అమలు చేయకుండా నిరుద్యోగులను మోసం చేశారని, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దారిమల్లించారని అన్నారు. అంగన్వాడీలకు, పారిశుధ్ధ్య కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో జగన్మోహన్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి సత్తెనపల్లి మండల పార్టీ అధ్యక్షులు నాయకులు ఆళ్ళ అమరేశ్వరరావు, రాజుపాలెం అధ్యక్షులు, పల్లపాటి పెద్దిరాజు, టిడిపి నేతలు నాదెండ్ల సత్యనారాయణ, బత్తుల నాగేశ్వరరావు ,కటకం రామకష్ణ, జానీబాబు, అంచుల నరసింహారావు, రాఘవరావు పాల్గొన్నారు.

క్యాంపు కాలనీలో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-విజయపురిసౌత్

స్థానిక సాగర క్యాంపు కాలనీ లో టీడీపి నేతలు బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు.టీడీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నెరవేర్చే హమిలన్నింటిని ప్రజలకు కరపత్రాల ద్వారా వివరించారు.ఈ సందర్భంగా మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గూండాల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివద్ధి బాట పట్టించాలంటే చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి గా చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు సాతులూరి కుమార్,రాజబోయిన మధు,తగుళ్ల కృష్ణ, సత్తిబాబు, ఎరిపల్లి వెంకటేశ్వర్లు,సి హెచ్ అప్పలరాజు, మైలపల్లి అప్పలరాజు,గంటా దనుంజయరావు, నూకరాజు, జగదీష్,జనసేన నాయకుడు రాహుల్, నరిసింహులు,పవన్ కుమార,మైలపల్లి పొలయ్య, ఉమ్మడి మల్లికార్జున, చోడిపల్లి గంగరాజు, ఎరిపల్లి చిట్టిబాబు పాల్గొన్నారు.



నాగేశ్వరరావు భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

రొంపిచర్ల సర్పంచ్ మృతి

ప్రజాశక్తి-రొంపిచర్ల

మండల కేంద్రమైన రొంపిచర్ల గ్రామ సర్పంచ్ కొమ్ము నాగేశ్వరరావు (61) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. కొద్ది నెలల క్రితం నాగేశ్వరరావు తన ఇంటి సమీపంలో గల విద్యుత్ స్థంభం ఎక్కి విద్యుత్ మరమ్మత్తు పనులు చేస్తుండగా దురదష్టవశాత్తు స్థంభం పై నుండి క్రింద పడి తలకు తీవ్ర గాయాలు కావటం వలన కోమాలోకి వెళ్ళినారు. అప్పటినుండి హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆదివారంమతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా విషయం తెలుసుకున్న నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గ్రామంలో గల బిసి కాలనీలో తన ఇంటి ముందు ఉన్న నాగేశ్వరరావు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. సర్పంచ్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సంవత్సరములోపు నాగేశ్వరరావు గ్రామాభివృద్ధికి ఎంతో కషి చేశారని కొనియాడారు. సిపిఎం నాయకులు సరికొండ వెంకటేశ్వరరాజు, మాజీ సర్పంచులు పడాల చక్రారెడ్డి, గెల్లి చిన కోటిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ కురుగంటి శ్రీనివాసరెడ్డి, మండల నాయకులు పచ్చవ రవీంద్ర బాబు, గుండాల వెంకటేష్, గోపు నాగిరెడ్డి, గెల్లి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి మృతికి సంతాపం

ప్రజాశక్తి-రొంపిచర్ల



మండలంలో మాచవరం గ్రామంలో ఆదివారం నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవిందబాబు పర్యటించారు. ఆ గ్రామంలో అనారోగ్యం తో మతి చెందిన గ్రామ మాజీ సర్పంచ్, టిడిపి సీనియర్ నాయకులు పోతిరెడ్డి కష్ణారెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా అరవిందబాబు మాట్లాడుతూ ఈ గ్రామంలో టిడిపికి వెన్నె ముకగా ఉండి, పార్టీ అభివద్ధికి, గ్రామ అభివద్ధికి ఎంతో కషి చేసిన కృష్ణారెడ్డి మృతి బాధాకరమన్నారు.

జనసేన నియోజకవర్గ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

జనసేన నియోజకవర్గ కార్యాలయాన్ని జనసేన పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొర్రా వెంకట అప్పారావు ఆదివారం ప్రారంభించారు. సత్తెనపల్లి పట్టణంలోని వెంగళరెడ్డినగర్ సమీపంలో ఈ కార్యాలయాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా సత్తెనపల్లి మండలం ధూళ్ళిపాళ్ల నుండి నియోజకవర్గ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. నర్సరావుపేట చెక్ పోస్ట్ వద్ద కొంత సేపు ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. వైసిపి యువజన విభాగం అధ్యక్షులు కూడా పట్టణంలో ర్యాలీ నిర్వ హించారు. జనసేన, వైసిపి ర్యాలీ లు ఒకేసారి చెక్ పోస్ట్ వద్దకు చేరుకోవటంతో గొడవలు జరిగే అవకాశం ఉన్నందున పోలీసులు జనసేన ర్యాలీని అడ్డుకున్నారు. దీంతో ఆగ్రహించిన జనసేన నాయకులు రోడ్డు పై బైటాయించి రాస్తారోకో చేశారు. పోలీసులు సర్ది చెప్పి ర్యాలీకి అనుమతి ఇచ్చారు. ర్యాలీ అనంతరం జనసేన నియోజకవర్గ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి సాంబశివరావు, సత్తెనపల్లి 7 వార్డు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్ జనసేన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొర్రా వెంకట అప్పారావు

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
సోమవారం 1 జనవరి 2024

కుంచనపల్లిలో తక్షణం డ్రైన్ల నిర్మాణం చేపట్టాలి : సిపిఎం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి లో డ్రైన్లు నిర్మాణం చేపట్టాలని సిపిఎం తాడేపల్లి మండల సీనియర్ నాయకులు జొన్న శివ శంకరరావు డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం నాయ కులతో కలిసి, గ్రామంలో రోడ్డు వెడల్పు పేరుతో పగలగొట్టిన రోడ్లను ఆయన పరిశీలించారు. రోడ్లు వెడల్పు చేసే క్రమంలో డ్రైన్లు నిర్మిస్తా మని మంగళగిరి శాసన సభ్యులు ఆళ్ల రామకష్ణారెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు రోడ్లకు శంకుస్థాపన చేశారే కానీ, పనులు ప్రారంభించలేదని ఆయన అన్నారు. దీంతో రోడ్డుకి ఇరువైపులా డ్రైనేజీ కాలువలు కట్టేందుకు రోడ్లు పగలగొట్టడంతో మహిళలు పరిసరాల నుండి రోడ్డు పైకి వచ్చేందుకు అనేక అవస్థలు పడుతున్నారని , ఇంటిలోనికి వెళ్లేందుకు మెట్లు పగలగొట్టడంతో మహిళలు, వద్ధులు నానా అవస్థలు పడుతున్నారన్నారు. రోడ్డు, డ్రైనేజీలు నిర్మాణం చేపట్టకుండా అసంపూర్తిగా వదిలేయడంతో రోడ్ల వెంబడి వ్యర్థపు నీరు, మురుగునీరు చేరి, దోమలు ప్రభలుతున్నాయని పలువురు మహిళలు సిపిఎం నాయకులు ఎదుట వాపోయారు. సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ పరిసరాలలో వాడిన వ్యర్థపనీరు బయటకు పోయే దారి లేక, ఎక్కడి నీరు అక్కడే నిలిచి, దుర్గంధం వెదజల్లుతున్న పట్టించుకునే నాథుడే లేడని ఆయన మండిపడ్డారు. వ్యర్థపు మురుగునీరు చేరడం వలన దోమలు కుట్టి, ప్రజలు అనారోగ్యం బారిన పడే పరిస్థితి ఏర్పడుతుం దన్నారు. తక్షణమే సంబంధిత మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్లు స్పందించి, కుంచనపల్లి లో అసంపూర్తిగా వదిలేసిన రోడ్ల నిర్మాణాన్ని చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కుంచన పల్లి గ్రామ శాఖ కార్యదర్శిలు అమ్మిశెట్టి రంగారావు, కాజా వెంకటేశ్వరరావు, నాయకులు అమ్మిశెట్టి రామారావు, బొడ్డు మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.


పగులగొట్టిన రోడ్లను పరిశీలించిన సిపిఎం నాయకులు

గుండిమెడ పంట కాల్వలో మురుగనీరు మళ్ళించడాన్ని అడ్డుకున్న రైతులు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్



ఎంటిఎంసీ పరిధిలోని గుండిమెడ గ్రామ పరిధిలోని ఓ ప్రైవేట్ నిర్మాణ సంస్థ ఆదివారం అండర్ గ్రౌండ్ పైపు లైన్ ద్వారా మురుగు నీటిని, పంట కాలువలో పెట్టేందుకు పూనుకున్నారు. మురుగు నీరును పంట కాలువలో కలిపేందుకు, కాలువ తవ్వడాన్ని గ్రామానికి చెందిన పాటిబండ్ల రాము, పాటిబండ్ల శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు డోకిపర్తి రాజేంద్ర బాబు పలువు రైతులు అడ్డుకున్నారు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన అధికారులు అండర్ గ్రౌండ్ పైప్ లైన్ పంట కాలువలోకి వేసేందుకు అనుమతి లేదని, వేయకుండా నిలుపుదల చేశారు.

అంగన్వాడీ,మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని : సిపిఎం

ప్రజాశక్తి-తాడేపల్లి

తమ డిమాండ్ల సాధన కోసం జరుగుతున్న మున్సిపల్ కార్మికులు, అంగన్‌వాడీల సమ్మెను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఎం పట్టణ కమిటీ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం రాత్రి తాడేపల్లి మేకా అమరారెడ్డి భవన్‌లో దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి అధ్యక్షతన సిపిఎం పట్టణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంగన్‌వాడీ, మున్సిపల్ వర్కర్ల సమ్మెకు సిపిఎం పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపారు. ప్రభుత్వం, మంత్రులు పంతాలు పట్టింపులకు పోకుండా సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. ఒకపక్క సమ్మె జరుగుతుండగా మరోపక్క పోటీ కార్మికులను దించి పట్టణంలో ఉద్రిక్తతలకు అవకాశం ఇవ్వరాదని ప్రభుత్వాన్ని కోరారు. పోటీ కార్మికులు కూడా సాటి కార్మికులు పెరిగిన ధరలకు అనుగుణంగా తమ డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేస్తుంటే పనులకు రావడం సరికాదని అన్నారు. దీనిని పోటీ కార్మికులు కూడా అర్థం చేసుకుని పనులకు రావడం మానుకోవాలని హితవు పలికారు. ఆదివారం రాత్రి కృష్ణనగర్ ప్రాంతంలో పోటీ కార్మికులను పనిలోకి దించాలని చూడగా సిఐటియు నాయకులు, కార్మికులు అడ్డుకుని వెనక్కి పంపించారన్నారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు కొట్టె కరుణాకరరావు, కె.మేరి, డివి భాస్కరరెడ్డి, విజయబాబు, బాబూరావు, శాస్త్రి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు


నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

110 మందికి కంటి ఆపరేషన్లు

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

పేదవారికి పెదనందిపాడు రోటరీ క్లబ్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని రాష్ట్ర విద్యుత్ శాఖ టెక్నికల్ డైరెక్టర్ బి. జై భారత్ రావు అన్నారు. ఆదివారం స్థానిక అశోక హై స్కూల్లో పెదనందిపాడు రోటరీ క్లబ్ వారు కొల్లా సాంబశివరావు సహకారంతో శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన 23వ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. శంకర కంటి ఆసుపత్రికి చెందిన డాక్టర్ ఆకాంక్ష డాక్టర్ రుతుజా 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వారిలో 110 మందికి శుక్లాల ఆపరేషన్లకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు వై కోదండరామిరెడ్డి, కోశాధికారి ఎన్ వి ఎస్ నాగేశ్వరరావు అక్షరాస్యత డిస్టిక్ చైర్మన్ పోపూరి లక్ష్మీనారాయణ, ఎన్నారై మధుసూదన్ రావు. రోటరీ అసిస్టెంట్ గవర్నర్ వై వేణుగోపాల్, జి వీరయ్య చౌదరి, పి నాగేశ్వరరావు, ఎన్ శివప్రసాద్, దాత క్లబ్ డైరెక్టర్ కొల్లా సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు

100 మందికి నూలు వడికే రాట్నాలు పంపిణీ



ప్రజాశక్తి - మంగళగిరి

చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న మహిళలకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేనేతకు చేయూత పేరుతో అధునాతన నూలువడికే రాట్నాలను ఉచితంగా అందజేస్తున్నారని నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య అన్నారు. చేనేతకు చేయూత కార్యక్రమంలో భాగంగా ఆరో విడతలో 10,11 21, 22, 27, వార్డులకు చెందిన 100 మంది చేనేత మహిళలకు ఆదివారం సాయంత్రం మంగళగిరి పట్టణం రత్నాల చెరువులోని శ్రీ భావనాఋషి స్వామి వారి గుడి వద్ద పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు రాట్నాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు కాండ్రు శ్రీనివాసరావు, రాష్ట్ర కృష్ణ బలిజ సాధికార సమితి సభ్యులు అన్నం నాగబాబు, రాష్ట్ర పద్మాశాలి సాధికార సమితి మీడియా కోఆర్డినేటర్ తిరువీధుల బాపనయ్య తదితరులు పాల్గొన్నారు.

'ప్రజాయుద్ధం' క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - తుళ్లూరు

రాష్ట్రాన్ని కమ్ముకున్న చీకట్లు తొలగాలని, 2024 సంవత్సరంలో వెలుగులు రావాలని పలువురు రాజధాని ఉద్యమ నాయకులు ఉద్ఘాటించారు. ఆదివారం రాజధాని ప్రాంతం తుళ్లూరు రైతు దీక్షా శిబిరంలో అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య రూపొందించిన ప్రజాయుద్ధం క్యాలెండర్ ను బాల బాలికలు ఆవిష్కరించారు. అమరావతి రాజధాని పరిరక్షణ సమితి నాయకులు బెల్లంకొండ నరసింహారావు అధ్యక్షతన జరిగిన సభలో బాలకోటయ్య మాట్లాడుతూ 55 నెలల వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా నష్టపోయిందని, అన్ని సామాజిక వర్గాలు రోడ్లపై కొచ్చారని చెప్పారు. ప్రజా రాజధాని అమరావతి విధ్వంసంతోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ విధ్వంసం కూడా మొదలైందన్నారు. పారిశ్రామిక వేత్త వెలగపూడి గోపాల కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ తాను అమరావతికి మద్దతు పలికానని బిజెపి సస్పెండ్ చేసిందని, ఆ తర్వాత బిజెపి అమరావతికి మద్దతు ఇచ్చిందని గుర్తు చేశారు. అమరావతి రాజధాని ఐక్య కార్యచరణ కమిటీ నాయకులు పువ్వాడ సుధాకరరావు మాట్లాడుతూ రాజధాని ఉద్యమం ఇంతటితో ఆగలేదని అన్నారు. నవతరం పార్టీ అధ్యక్షులు రావుల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాజధాని రైతులకు ఇంటా, బయటా, ఖండాంతరాలలో కూడా మద్దతు వచ్చిందన్న విషయాన్ని గుర్తు చేశారు. జనసేన పార్టీ నాయకులు యర్రగోపు నాగరాజు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ మొదటి నుంచి అమరావతికి అండగా ఉన్నారన్నారు. రిటైర్డ్ బిఎస్ఎన్ఎల్ ఆఫీసర్ వేములపల్లి విఠల్ మాట్లాడుతూ,వైసిపికి మరో మారు అధికారమిస్తే రాష్ట్రం అంథకారంలోకి వెళ్తుందని తెలుగు రాష్ట్రాన్ని కాపాడుకోలేని దుస్థితి వస్తుందని హెచ్చరించారు.


తుళ్లూరు రైతు దీక్షా శిబిరంలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న చిన్నారులు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దొప్పలపూడి రమేష్ బాబు

4వ తేదీన ఉచిత అవగాహన సదస్సు

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

ఫిబ్రవరి 25న జరిగే ఏపీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్షకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు పెదనందిపాడులోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జనవరి 4వ తేదీ గురువారం సాయంత్రం 5గంటల నుండి 7.30 గంటల వరకు ఉచిత అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని విజ్ఞాన కేంద్రం బాధ్యులు దొప్పలపూడి రమేష్ బాబు తెలిపారు, ఆదివారం తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సదస్సులో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, పిఎఎస్ కళాశాల ప్రిన్సిపల్ పాల్గొంటారని, గ్రూప్ 2 పరీక్షకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. సదస్సు కరపత్రాలను వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో విజ్ఞాన కేంద్రం బాధ్యులు జంపని రామారావు, కొత్త వెంకటశివరావు, చుక్క యానాదులు పాల్గొన్నారు.


ప్రమాణ స్వీకారంలో తెనాలి శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్

ఆర్యవైశ్య సంఘం తెనాలి పట్టణ నూతన అధ్యక్షునిగా

అచ్యుత సాంబశివరావు ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి-తెనాలి రూరల్

తెనాలి పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షునిగా అచ్యుత సాంబశివరావు, ప్రధాన కార్యదర్శిగా భాస్కరుని ప్రసాద్, కోశాధికారిగా మువ్వల శ్రీనివాసరావు గుప్త ప్రమాణ స్వీకారం చేశారు. ఆదివారం స్థానిక బోస్ రోడ్ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి సాదు ప్రతాప్ కుమార్ అధ్యక్షత న జరిగిన కార్యక్రమానికి తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, మున్సిపల్ ఛైర్పర్సన్ రాధికారమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత గుంటూరు జిల్లా ఆర్య వైశ్యసంఘం అధ్యక్షులు అడ్డగిరి వెంకట రామ ద్వారకా వాసు కార్యవర్గ సభ్యులుచేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈసందర్భంగా శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ ఆర్యవైశ్య ప్రముఖులు రోశయ్య లాంటివారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తద్వారా సేవా కార్యక్రమాల నిర్వహణలో తమవంతు బాధ్యత నిర్వర్తించాలని అన్నారు. కార్యక్రమంలో తెనాలి మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు పానుగంటి చైతన్య, ఆత్మకూరు రాజేంద్రప్రసాద్

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి-తెనాలి

ఎపి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జ్యోతిర్మయి ఆదివారం పట్టణానికి వచ్చిన సందర్భంగా స్థానిక షరాఫ్ బజార్ లోని సువర్చలా సమేత శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆమెకు ఆలయ వంశపారంపర్య అర్చకులు రొంపిచర్ల శ్రీనివాసమూర్తి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా, ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు భాగవతుల శివ సుబ్రహ్మణ్యం, ఈవో అవుతు శ్రీనివాస్ రెడ్డి ఆమెకు స్వామివారి జ్ఞాపకను అందజేశారు. కార్యక్రమంలో సంకీర్తన బృందం పాల్గొన్నారు.


పూజలో పాల్గొన్న న్యాయమూర్తి జ్యోతిర్మయి


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ఉద్యమ కేంద్రంగా యుటిఎఫ్ కార్యాలయం

- ఆధునీకరించిన జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవంలో వక్తలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరులోని ఆధునీకరించిన యుటిఎఫ్ జిల్లా కార్యాలయ భవనాన్ని ఆదివారం సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ పతాకాన్ని సీనియర్ నాయకులు కె.జోజయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనలో యుటిఎఫ్ ముందు ఉండాలని, అందుకు కార్యాలయం కేంద్ర బిందువగా నిలవాలని అన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవటంతోపాటు, విద్యార్థులకు మెరుగైన విద్యను అందించటానికి యుటిఎఫ్ కృషి చేయాలని సూచించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు హక్కులు సాధించి పెట్టటంలో ఎన్నో త్యాగాలతో పనిచేసిన అమర వీరుల స్ఫూర్తితో పనిచేస్తామని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షులు


ప్రారంభిస్తున్న రాష్ట్ర నాయకులు ఎన్ వెంకటేశ్వర్లు

ఎ.ఎన్.కుసుమకుమారి, సీనియర్ నాయకులు వి.విశ్వనాథం, కెఎస్వి దుర్గారావు, జి.ప్రభుదాసు, ఎన్.తాండవకృష్ణ, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు, ఐక్య ఉపాధ్యాయ పత్రిక సంపాదకులు ఎన్.కుమార్‌రాజా, రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు, జిల్లా గౌరవాధ్యక్షులు పి.వి.శ్రీనివాసరావు, సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, ఎల్.శివపార్వతి, కోశాధికారి ఎండి.దౌలా, తదితరులు పాల్గొన్నారు.

కోర్టు విధుల బహిష్కరణ కొనసాగుతుంది

ప్రజాశక్తి-గుంటూరు లీగల్ : న్యాయవాదుల కోర్టు విధుల బహిష్కరణ కార్యక్రమాలను విరమిస్తున్నట్లు విశాఖ పట్నం న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు రాంబాబు చేసిన ప్రకటనలో వాస్తవం లేదని గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు, జిల్లా ఫెడరేషన్స్ చైర్మన్ కె.వి.కె.సురేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన భూహక్కు చట్టాన్ని రద్దు చేసే వరకూ న్యాయవాదులు చేస్తున్న కోర్టు విధుల బహిష్కరణ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఉద్యమ కార్యాచరణపై డిసెంబర్ 30న విజయవాడలో 13 జిల్లాల బార్ ఫెడరేషన్ల అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం జరిగిందని, ఈ సమావేశంలో జనవరి 5 వరకూ న్యాయవాదులు రాష్ట్ర వ్యాప్తంగా కోర్టు విధులు బహిష్కరించాలని నిర్ణయించటమే కాక, ఇతర పద్ధతుల్లో కూడా ప్రభుత్వానికి నిరసన తెలపాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ నిర్ణయంలో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం చట్టాన్ని రద్దు చేయటంగానీ, రాష్ట్ర బార్ కౌన్సిల్, వివిధ బార్ అసోసియేషన్ల ప్రతినిధులు రాష్ట్ర హైకోర్టులో దాఖలు చేసిన, రిట్ పిటిషన్లలో వచ్చే ఉత్తర్వుల మేరకు తదుపరి కార్యాచరణ నిర్ణయిస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యాయవాద సంఘాలన్నీ ఏకతాటిపై ఉన్నాయని చెప్పారు. గుంటూరు బార్ ఫెడరేషన్ నిర్ణయం ప్రకారం ఈనెల 8వ తేదీ వరకూ కోర్టు విధుల బహిష్కరణ కొనసాగుతుందని చెప్పారు.

మహిళలు, బాలికల రక్షణకు చర్యలు

- తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి
- ప్రతి ఒక్కరూ ఎస్ఓఎస్ యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలి
- ప్రజాశక్తితో పల్నాడు జిల్లా దిశా పోలీసు అధికారి యు.రవిచంద్ర





ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మహిళలు, బాలికల రక్షణ కోసం ఏర్పాటు చేసిన దిశ పోలీస్ స్టేషన్ ద్వారా తగిన చర్యలు తీసుకుంటున్నామని పల్నాడు జిల్లా దిశా డివిజనల్ పోలీసు అధికారి యు.రవిచంద్ర అన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు అత్యాచారాల నివారణకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. తల్లిదండ్రులు కూడా బాధ్యతగా పిల్లలతో మమేకం సమాజంలోని తప్పుఒప్పులను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలు తెలియజేశారు.

దిశా యాప్ ప్రాముఖ్యత ఏమిటి?

దిశ యాప్ ఏర్పాటు చేయడం వలన సెల్ ఫోన్ కలిగిన ప్రతి మహిళకు దిశ పోలీస్ సేవలు అందుబాటులోకి వస్తాయి. ప్రతి మహిళ ఎస్.ఓ.ఎస్ యాప్ తమ ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఈ యాప్ ద్వారా సమాచారం వచ్చిన వెంటనే ఆపదలో ఉన్న మహిళకు సాయం చేసేందుకు పోలీసులు నిమిషాల్లో ఆమె వద్దకు చేరుకుంటారు. రాష్ట్రంలోని 26 జిల్లాలలో పల్నాడు జిల్లాలోనే ఎక్కువ మంది మహిళలు యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నారు. కళాశాలల వద్ద,ముఖ్య కూడళ్లల్లోఉన్నప్పుడు ఎటువంటి ఇబ్బంది వచ్చినా యాప్ ఆన్‌చేసి రెండు సార్లు ఫోన్ కదిపినా వెంటనే సమాచారం వస్తుంది. బాధిత మహిళలు ఉన్న ప్రాంతాన్ని ఫోన్ ట్రాక్ ద్వారా గుర్తించి అతి తక్కువ సమయంలో పోలీసులు బాధితురాలు ఉన్న ప్రదేశానికి చేరుకుని రక్షణ కల్పించే అవకాశం ఉంది.కొద్ది నిముషాలలో మహిళను రక్షించి కంట్రోల్ రూమ్ కు సమాచారం ఇవ్వాల్సి ఇస్తాం.

ఎంతమంది యాప్ డౌన లోడ్ చేసుకున్నారు?

ఇప్పటి వరకు 9,04,153 మంది మహిళలు ఎస్.ఓ.ఎస్ యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నారు. గ్రామాలలో స్వయం సహాయక గ్రూపులలో యాప్ రిజిస్ట్రేషన్ గురించి అవగాహన కల్పిస్తున్నాం. కళా బందాలు ద్వారా వివిధ నాటికలు ప్రదర్శించి అవగాహన కల్పిస్తున్నాం.

జిల్లా దిశ పోలీసు స్టేషన్‌కు వస్తున్న ఫిర్యాదులు?

గృహ హింస, అదనపు కట్నం, ఈవ్ టీజింగ్, అత్యధికంగా బార్య భర్తల వివాదాలకు సంబంధించి ఫిర్యాదులు వస్తున్నాయి. భార్య భర్తల కేసులలో ఇరువురుని పిలిపించి సిఐ, ఎస్.ఐ స్థాయిలో మహిళా పోలీసులు పలుమార్లు కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుంది.కౌన్సెలింగ్ సమయం లో కూడా బాధిత మహిళకు భరోసా నింపేందుకు మహిళ పోలీస్ సాధారణ దుస్తులలో బాధిత మహిళ ఇంటికి వెళ్లి స్నేహ పూర్వకంగా మెలుగుతూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తారు. సమస్య పరిష్కారం కాకపోతే వారి పరిధిలోని పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి నిందితుల్ని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుస్తారు. వివాహేతర సంబంధాలపై కూడా ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయి.

ఫోక్సో చట్టం ద్వారా ఎన్ని కేసులు నమోదు అయ్యాయి?

జిల్లాలో 28 ఫోక్సో కేసులు నమోదయ్యాయి. నలుగురి నిందితులకు జీవిత ఖైదు పడింది. 24 కేసులు విచారణలో ఉన్నాయి. కొంతమంది బాధితులు ప్రలోభాలకు లొంగి రాజీ పడుతున్నారు. ప్రలోభాలకు లొంగకుండా న్యాయం నిలబడిన బాధితులకు 100 శాతం న్యాయం చేస్తాం.

గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై చిన్నారులకు అవగాహన కల్పిస్తున్నారా?

గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై పాఠశాలలో చిన్నారులకు మహిళా పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. చిన్నారులపై జరుగుతున్న లైంగిక దాడులలో చిన్నారుల ప్రక్కింటి వారు సమీప బంధువులే నిందితులుగా ఉంటున్నారు. గ్రామీణ ప్రాంతాలలో శివారు కాలనీలలో చిన్నారులపై లైంగిక దాడులు జరుగుతున్నాయి. తల్లిదండ్రులు బాలికల రక్షణపై అప్రమత్తంగా ఉండాలి. బంధువులు, తెలిసిన వ్యక్తులే కదా...బంధువులే కదా అని బాలికలను ఒంటరిగా వారితో పంపకూడదు. బాలలు ఫోన్ వినియోగంపై కూడా తల్లిదండ్రులు దృష్టిపెట్టాలి.

మా మొర ఆలకించండి... సమగ్ర శిక్ష ఉద్యోగులు వినూత్న నిరసన

ప్రజాశక్తి-గుంటూరు

మా మొర ఆలకించాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు ఆదివారం వినూత్న నిరసనకు దిగారు. ఉద్యోగుల నిరవధిక సమ్మె 11వ రోజు గుంటూరు కలెక్టరేట్ ఎదుట సమ్మె శిబిరంలో మోకాళ్లపై నిల్చుని, కళ్లు, చెవులు, నోరు మూసుకొని నిరసన తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు కె.కిరణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు బి.లక్ష్మణరావు మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖలో కీలకంగా పనిచేస్తూ, ప్రభుత్వ పథకాలు, విద్యాపరమైన కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు గత 11 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవటం తగదన్నారు. సమస్యలు పరిష్కరించకపోగా, చర్చల పేరుతో పిలిచి అసలు సమస్యలను ప్రక్కదారి పట్టించి, విభాగాల పేరుతో ఉద్యోగుల్లో ఐక్యతను దెబ్బతీయాలని ప్రయత్నం చేపట్టిందన్నారు. దీనిని ఇప్పటికై సమర్ధవంతంగా ఎదుర్కొని, ఉద్యోగులు అన్ని జిల్లాల్లో సమ్మెలోకి వస్తున్నట్లు చెప్పారు.ప్రభుత్వం సమస్యలు పరిష్కరించే వరకూ సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేశారు. హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పొన్నూరు, చేబ్రోలు, ఫిరంగిపురం, మేడికొండూరు, తెనాలి, కాకుమాను, తాడేపల్లి, దుగ్గిరాల, పెదనందిపాడు, కొల్లిపర, గుంటూరు రూరల్ మండలాల యుటిఎఫ్, ఎస్టియు, ఏపీటీఎఫ్ నాయకులు సమ్మె శిబిరం వద్దకు వచ్చి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ జిల్లా అధ్యక్షులు శివప్రకాష్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రెహమాన్, కోశాధికారి గంగయ్య, నాయకులు కిరణ్ కుమార్, శివ పార్వతి, దుర్గా, సతీష్,జానీ భాషా, రాధా స్వర్ణ, కరీం, కరిముల్లా పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

20 ఏళ్ల నుండి వెట్టి చాకిరి చేస్తున్నా చాలి చాలని వేతనాలతోనే విధులు నిర్వహిస్తున్నామని విద్యాశాఖలో తమ సేవలు కీలకమని తక్షణమే తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి అనేకసార్లు విన్నవించినా ప్రభుత్వం పట్టించుకోవడంతో అనివార్య పరిస్థితుల్లోనే నిరవధిక సమ్మెకు దిగామని ప్రభుత్వం దిగొచ్చి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు హెచ్చరిస్తున్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట ధర్నాచౌక్‌లో తమ సమస్యలు పరిష్కారం కోసం ఏపీ సమగ్ర శిక్ష కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 12 వ రోజుకు చేరుకుంది. ఆదివారం సమ్మె శిబిరంలో అర్ధ నగ్న ప్రదర్శన నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సమాన పనికి సమాన వేతనం గ్రాట్యుటీ ఇతర సమస్యలను న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలని ఎన్నికల హామీలను అమలు చేయకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మోసం చేశారని మండిపడ్డారు. తక్కువ వేతనాలు అయినప్పటికీ ఎప్పటికైనా రెగ్యులర్ చేస్తారు కదా అన్న ఆశతోనే విధులు నిర్వహించామని 20 ఏళ్ళు గడుస్తున్నా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగక ఇబ్బందులు పడుతున్నామన్నారు. తప్పని పరిస్థితుల్లోనే సమ్మెకు పిలుపునిచ్చామన్నారు. నెలవారి వేతనాలపై ఆధారపడి జీవిస్తున్నామని పేరుకు మాత్రమే కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులమని చాకిరీ మాత్రం రెగ్యులర్ ఉద్యోగుల కంటే ఎక్కువగానే చేయిస్తున్నారని సమగ్ర శిక్షా ఉద్యోగులకు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల సమయంలో పాద యాత్రలో హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీలు అమలు చేసి పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలన్నారు. విద్యా శాఖను ఉద్ధరిస్తామన్న


గుంటూరు సమ్మెలో చెవులు, కళ్ళు, నోరు మూసుకొని నిరసన తెలియజేస్తున్న ఉద్యోగులు


నరసరావుపేట సమ్మెలో మోకాళ్లపై అర్ధనగ్న ప్రదర్శనలో నిరసన తెలుపుతున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి క్షేత్రస్థాయిలో విద్యా వ్యవస్థ లో కీలకంగా పనిచేసే సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. ఉద్యోగులు కె.సుబ్బారావు, పి.సాంబశివరావు, పి.రామకష్ణ, జి.లాజర్, బి.మల్లిఖార్జున, వై.సుబ్బాయమ్మ, టి.మమత, జి.అంజమ్మ, ఎస్.రజిని పాల్గొన్నారు.